నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# పెద్దపల్లి
ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
PEDDAPALLI
పేజీలు : 12
PAGES

# మంథని గడ్డ..గులాబీ అడ్డా



- కాంగ్రెస్ వస్తే అంధకారం
- మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- గులాబీ పార్టీలోకి జోరుగా చేరికలు

మంథని: పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

..12లో



పెద్దపల్లి రూరల్: దాసరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చీకురాయికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యురాలు బండారి స్రవంతి కిష్టస్వామి

## కాంగ్రెస్ అరాచకం వైపా..? బీఆర్ఎస్ అభివృద్ధి వైపా..?

- ప్రజలారా మీరు ఎటువైపో తేల్చుకోవాలి
- పనిచేసిన వారిని ఆదరించాలి
- కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతల చేరిక

వివరాలు 12లో..

# తండ్రుల గెలుపు కోసం తనయులు

## ప్రచారంలో హోరెత్తిస్తున్న అభ్యర్థుల కొడుకులు, కూతుళ్లు

పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి కొడుకు ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు



మంథనిలో ఓటు అభ్యర్థిస్తున్న పుట్ట మధూకర్ కొడుకు శ్రీహర్ష



- యువత, ప్రజలను ఆకట్టుకునేలా క్యాంపెయిన్
- ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలుకరింపులు
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- అభ్యర్థులను దీవించాలని విజ్ఞప్తి

మధ్యపేజీలో..

రామగుండంలో తన తండ్రి కోరుకంటి చందర్ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న మణిదీప్



అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రుల గెలుపు భారాన్ని తనయులు భుజాన వేసుకున్నారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు ప్రశాంత్‌రెడ్డి, మంథనిలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తనయుడు శ్రీహర్ష, రామగుండంలో ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు మణిదీప్ రంగంలోకి దిగారు. నిత్యం నియోజకవర్గాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పొద్దున లేచిన దగ్గరి నుంచి రాత్రి వరకు ఊళ్లను చుట్టేస్తున్నారు. ముఖ్యంగా యువత ఓట్లను ఆకర్షించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అభ్యర్థుల తరఫున హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కారు గుర్తుకు ఓటేసి, తమ తండ్రిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - పెద్దపల్లి, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)

## నేడు బీఆర్ఎస్‌లోకి గంట రాములు



మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఓదెల జడ్పీటీసీ గంట రాములు యాదవ్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను ఓదెల జడ్పీటీసీ గంట రాములు యాదవ్ శనివారం హైదరాబాద్‌లో కలిశారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన ఆయన, ఆ పార్టీ వైఖరికి నిరసనగా రాజీనామా చేశారు. తాజాగా బీఆర్ఎస్‌లోకి చేరేందుకు సిద్ధమై, అమాత్యుడిని కలిశారు. నేడు 500 మంది అనుచరులతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఇక్కడ రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ తదితరులు ఉన్నారు. - పెద్దపల్లి, నవంబర్11



ధర్మారం: పత్తిపాక గ్రామంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్

# గ్యారెంటీలను నమ్మితే అధోగతే

- కాంగ్రెస్‌కు యాభై ఏండ్లు అధికారమిస్తే చేసిందేమీలేదు
- పొరపాటున చేయికి ఓటేస్తే కటిక చీకట్లే
- అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారం మండలంలో ప్రజాఆశీర్వాద యాత్రలు
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు

..12లో

కాంగ్రెస్ యాభై ఏండ్లు అధికారం వెలగబెట్టి ప్రజలను మోసం చేసింది. అభివృద్ధిని మరిచి అవినీతికి పెద్దపీట వేసింది. ఇప్పుడు గ్యారెంటీలంటూ మరోసారి దగా చేసేందుకు వచ్చింది. పొరపాటున నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే ఆగమవుతం. రాష్ట్రంలో కటిక చీకట్లు అలుముకుంటయి. మళ్లీ మోసపోతం.. గోసపడుతం. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేసుకోవాలి.

- ప్రజా ఆశీర్వాద యాత్రలో కొప్పుల ఈశ్వర్

# గులాబీ జెండా ఎగురడం ఖాయం

- బీఆర్ఎస్ అంటే స్కీంలు.. కాంగ్రెస్ అంటే స్కాంలు
- హస్తం పార్టీకి పాలించే హక్కులేదు
- ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డి
- ఆయన మరో దొంగకు మద్దతివ్వడం విడ్డూరం
- రామగుండం ప్రజలు చైతన్యానికి మారుపేరు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

..12లో



గోదావరిఖని: మహిళకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి చందర్